# ప్రేమ ఫలం

రచన:
శ్రీ సి. హెచ్. వి. ప్రకాశ్

ఒరే తమ్ముడూ! ఇలా చూడరా, ఒక్కసారి ఇలా చూడు. ఇంటిలో నాన్న మరణశయ్యపై, వెయ్యి కళ్ళతో ఎదిరిచూస్తున్న నీ వదిన, వదినకాదురా మీ అమ్మ, అమ్మలాగా నిన్ను ఒడిలో పెట్టుకొని చిన్నప్పటినుండి నిన్ను తన స్వంత బిడ్డలాగా చూసుకొని నిన్నింత పెద్ద 'డాక్టరుగా' తయారుచేసిన మీ వదిన నిన్ను చూడాలని నిన్ను ఒక్కసారి రమ్మందిరా.

నీవు వచ్చాగా పదికాలాలపాటు పిల్లా, పాపలతో, కళ కళ లాడుతూ జీవిస్తుంటే మాకు అంతకంటే కావలసింకేమిటి బాబు!

ప్రతి తమ్ముడు, తన అన్నయ్య తనకు చాలా అన్యాయంచేస్తుంటాడు, అని అన్నయ్యను ద్వేషిస్తుంటారు ఈ లోకంలో... కాని నిజానికి ప్రతి అన్నయ్య తన తమ్ముని క్షేమాన్ని కోరుతాడు, కాకపోతే అతన్ని సరియైన మార్గంలో పెట్టడానికి అప్పుడప్పుడు శిక్షించవలసి వస్తుందే కాని, ఎప్పుడూ ఏ అన్నయ్య తన తమ్ముడు సర్వనాశనం కావాలని కోరుకోడు.

ఎన్ని అవాంతరాలు వచ్చినా నీ చదువుకు ఆటంకము కలుగకుండా, నిన్ను డాక్టరుగా తయారుచేసిన నీ అన్నయ్యను. నిన్ను ఒక్కసారి ఇంటికిరమ్మని, అడుగుతున్నానురా, కాదు, బాబూ! అర్థిస్తున్నాను.

బాబాయి! బాబాయి, అంటూ 'రవి' జ్వరంతో బాధపడుతున్నాడు, వీరందరిని చూడలేక గుండెలలో అగ్ని పర్వతములు మండుతున్నా లెక్కచేయకుండా, ఇక దారి లేక నీదగ్గరకు వచ్చాను బాబు నీవు రాందే నాన్నగారు బ్రతకడం కల్ల!......

అంతవరకు మౌనంగా బ్రతికున్న శవంలా, టేబిల్ పై తల ఆన్చిపడుకున్న 'సుధాకర్' ఒకేసారి చివాలున తలయెత్తి, నేను వీరందరికొరకు రావాలి, నాన్న బ్రతికి బయటపడాలంటే నేను వచ్చి కనపడాలి, కాని, రాధ, నారాధ లేందే నేను బ్రతకనని తెలిసికూడా, నా రాధ, చావుకు కారణమైన వారిని బ్రతికించాలి, నాన్న, వదిన? ఎవరునాన్న, ఎవరు వదిన, తన కన్నకొడుకు సుఖంను బండపాలుచేసి కేవలం డబ్బు వ్యామోహంలో పడి ఒక నిండు, ప్రాణిని, చంపి, ఒక ప్రాణియొక్క 'క్షోభకు' కారణమైనవాడు, నాన్న! ఇక వదిన, నన్ను కేవలం పెంచిందే కాని,......లేకపోతే ఇలా జరిగేది కాదు. అమ్మ ఉంటే ఇలా జరుగునిచ్చేదా, నాఖర్మ కాలి చిన్నప్పుడే తల్లిని పోగొట్టుకున్నాను. నా హృదయేశ్వరిని పోగొట్టుకున్నాను, ఇక నాకు ఎవరూ లేరు, నేను ఏకాకిని, నా సర్వస్వం నారాధతోనే పోయింది. ఇక ఎన్నడూ నీవు ఇలా రావడానికి వీల్లేదు. వస్తూ నా గుండెను మండించవద్దు వెళ్ళు. అదికాదు తమ్ముడూ!...తమ్ముడు! హుం! నీ తమ్ముడు ఏనాడో చచ్చిపోయాడు! ఇప్పుడున్నది కేవలం జీవచ్ఛవం మాత్రమే, ఇక వెళ్ళిపో......

ఒరే బాబు! నాన్న... నాకింకేం చెప్పొద్దు, ముందు నువ్వు నాముందునుండి వెళ్ళు, ఇంక కొంచము నీవు ఇలా ఉంటే నేనేమైపోతానో నాకే తెలియదు...

వస్తాను, బాబు, కాని......అవసరం లేదు అంతా తెలుసు, నాకంతా తెలుసు, ముందునువ్వు వెళ్ళు;... గట్-ఔట్......

రాధీ, నారాధీ, నన్ను విడిచి ఒంటరివాణ్ణచేసి వెళ్ళిపోయావా,! నీవు లేందే నే నెలా బ్రతగ్గలననుకున్నావు. ఎంతపని జరిగింది, రాధా నేనూ, నీ దగ్గరకే వస్తున్నాను అంటూ టేబిల్ పైనున్న, రాధ ఫోటోను, హృదయానికి హత్తుకొని, వలవలా ఏడ్చాడు. రాధతో గడిపిన గత రోజులు ఒక్కసారి సుధాకర్ మెదడులో తిరుగనారంభించాయి.

* * * *

ఆ రోజు 'కాలేజీ డే' విద్యార్థులు విద్యార్థునులు అందరు తమ సీట్లను ఆక్రమించుకున్నారు. ఇంకకొంచెంలో ముఖ్య అతిథి ఐన 'సినీనటుడు' స్టేజిపైకివస్తారు. ఎప్పుడు వస్తారు, ఎలా వస్తారు. తొందరగా చూడాలన్న తలంపుతో, ప్రతివాడూ వంక నిమిషమున కొకసారి చూస్తూ, ఈ రోజు గడియారం ఇంత మెల్లగా తిరుగుతుందేం! అని విసుక్కుంటున్నారు. ఎలాగైతేనేమి, చివరకు రావలసిన చోటకు రానేవచ్చింది గడియారంలోని ముల్లు, ఎక్కవలసిన స్టేజిపైకి ఎక్కనే ఎక్కారు, 'సినీనటుడు' అంతవరకు కీచు, కీచుమంటూ అరుస్తున్న గొంతులు ఒకేసారి ఆగిపోయాయి.

యథా, విధిగా కార్యక్రమము, మొదలయి, సినీనటుడి ఉపన్యాసంవరకు వచ్చింది. కెమెరామెన్, కెమెరాను సరిచూసుకుంటున్నాడు, అతని నోటినుండి ఎలాంటి మాటలు వెలువడుతాయి, అని సభాసదులందరూ చెవులు రిక్కించుకొని సిద్ధంగా ఉన్నారు.

కాని, అంతవరకు ఆకాశం కాదు మేఘములతో క్రమ్మి ఉండడంవల్ల చినుకులు మొదలయి, వర్షము జోరుగా కురవసాగింది. అంతవరకు నిశ్శబ్దముగా ఉన్న ఆ ప్రదేశము ఒకేసారి గావు కేకలతో, ఉరుకులు, పరుగులతో నిండిపోయింది ఆ సభ. ఆటస్థలములో ఏర్పాటు

చేయడంవలన, తలదాచుకోవడానికి, ఒక 'ఫర్లాంగు' దూరమైనా పరిగెత్తాలి.

సుధాకర్ కళ్ళు నులుముకుంటూ ఎలాగో, అలాగా పరిగెడుతూ, కాలికి, ఏదో తగిలి బోర్లాపడిపోయాడు. క్రిందికి చూసి అమ్మో, రాధ, ఇలా పడిపోయాకేం, అని ఆమె స్పృహ తప్పిపడి ఉండడం చూసి, తన రెండు చేతులతో ఎత్తుకెళ్లి, 'ప్రిన్స్‌పాల్' రూము చేర్చ గలిగాడు.

రెండు గంటలనంతరం, డాక్టరు సపర్యవలన తెలివి వచ్చిన, రాధ, ఎక్కడున్నాను, అని డాక్టరునడిగింది. ఏం పర్వాలేదు రాధా, ఇప్పుడు నీవు బాగానే యున్నావు. వర్షంలో తడుస్తూ, దెబ్బ తగిలి, స్పృహ తప్పి పడిపోయావు అప్పుడే అతిధి వెళ్ళి అరగంటకు పైగా అయింది. 'నీవు విశ్రాంతి తీసుకో రాధా, అని తన చేతితో తల నిమరసాగాడు, సుధాకర్'

చల్లని, ఆ చేతి స్పర్శకు రాధ తిరిగి కళ్లు మూసు కుంది.

టేబిల్ మీదున్న గడియారం ఆకేపనిగా మ్రోగు తూంటే కళ్లు విప్పిచూచిన 'సుధాకర్' అమ్మో అప్పుడే ఏనిమిదవుతుందా అంటూ, 'బాత్‌రూమ్' వైపు దారి తీశాడు. అదరా, బాదరా, వచ్చి, డ్రస్ చేసుకొని, అద్దంలో చూసుకొని, ఛీ, ఏం బాగాలేదు. అని ఐదునిమి షాలు కుస్తీపట్టి, తన గొట్టటం, ప్యాంటును ఊడలాగి, మరో ఐదు, నిమిషాలు రెండవ రౌండు కుస్తీపట్టి, వేరొక గొట్టం ప్యాంటును ఎక్కించి, తెల్లని మల్లె మొగ్గలాంటి 'బుష్షర్టు' తీసి ఇన్‌షర్ట్ చేసి, అంబాసడర్ బూట్లు వేసి అరగంటకు పైగా కష్టబడి 'క్రాఫ్' దువ్వుకొని ఒకసారి మైముచూసి. బూట్లు టక, టక, లాడిస్తూ బయటకు వెళ్ళాడు.

తన రూంకు తాళం వేస్తుండగా ఏమండీ, అని పిలుపు విని, ఏమిటీ ఈ కంఠం ఇంత మధురంగా, లేచి గుళ్లను తీసి, కూసిన కోయిలలాగా, వీణమీటినట్లుగా, ఉంది, ఎవరు చెప్మా అని అప్పటికి తాళంవేయడం పూర్తిచేసి, వెనుతిరిగి ఆశ్చర్యపోయాడు. ఏమండీ! అప్పుడే అలా ఐపోయారు, నేను, రాధను, మీరు రాత్రి కాపాడిన మీ, రాధను అని, నాలుక కరచుకొని, అమ్మో ఓైమయిం దండీ, తీరికగా, తరువాత, చూద్దురుగాని, అసలే ఇంగ్లీషు లెక్చరర్ ముక్కోపి, అంటూ సుధాకర్ మాట్లాడుటకు అవకాశమివ్వకుండా, దారి తీసింది. సుధాకర్ రాధ ననుసరించాడు.

* * * *

అప్పటినుండి, రాధ, సుధాకర్ స్నేహితులయ్యారు. వారి స్నేహం చివరకు వృద్ధిపొంది ప్రేమగా మారింది.

రాధను చూడందే సుధాకర్ ఒక రోజుకూడా ఉండ లేకపోతున్నాడు. రాధ పరిస్థితి కూడా అలాగే ఉంది.

ఆరోజు బి. ఎస్. సి ఫలితాలు వచ్చాయి, సుధాకర్ ప్రథమశ్రేణిలో, రాధ ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణు అయ్యారు.

ఎలాగో తంటాలుపడి, సుధాకర్, ఎం. బి. బి. ఎస్ లో చేరాడు, రాధ ఎం. ఎస్. సి. లో చేరింది.

ప్రతిరోజు, రాధ, సుధాకర్‌లు పార్కులో కలుసు కొనేవారు.

ఆ రోజు సుధాకర్ రాధ కొరకు నిరీక్షిస్తూ, పార్కు లో కూర్చొని ఉన్నాడు చివరకు ఐదుగంటలప్రాంతంలో వచ్చింది రాధ.

ఏం, రాధ ఇంత, ఆలస్యం అయింది.

ఆ ఏంలేదు ఐనా, సుధా మనం ఇలా కలసి తిర గడం, ఏం బాగా లేదు.

రాధా! ఇవాళ ఏదో క్రొత్తగా మాటాడుతున్నావు, నేను నిన్ను, మనసారా ప్రేమిస్తున్నాను, పెళ్లిచేసుకొం టాను. కాని మీ ఇంట్లో......

నాకు తెలుసు రాధా! కాని మావదిన ఉందిగా, నామాట తప్పకుండావింటుంది, మొన్న నాన్న డబ్బు విశయం అలా అన్నారేగాని, మావదిన తప్పకుండా ఒప్పి స్థారు, లేకపోతే ఎలాగు, ఇంక మూడు సంవత్సరములు పోతే నేను డాక్టరునవుతాను, అప్పుడు నారాధ నేను, కలసి,......

కాని, నేను చచ్చిపోతే......

ఛీ, అవేం మాటలు రాధా, ఈ రాధ, ఎప్పటికీ, నారాధే.

ఇక వెళుదాం సుధా, రాత్రయింది......

* * * *

రాధ ఎం. ఎస్. సి పూర్తి అయింది.

రాధ నాన్న, మధ్య తరగతి కుటుంబీకుడు, రాధా ప్రేమ విషయము తెలుసుకొని, సుధాకర్ ఇంటికి పెళ్ళి చూపులకు వెళ్ళారు. కాని అచ్చటి పరిస్థితి తారుమార యింది. కాని అప్పటికే, సుధాకర్ తండ్రి రాధ విశయం తెలుసుకొని, అనగా వారి క్షేమవిషయమును ఎరిగి, డబ్బు వ్యామోహంలో సుధాకర్‌కు అప్పటికే పెళ్లి అయిందని చెప్పేశాడు.

ఈ విషయం రాధ తండ్రి, తన కూతురికిచెప్పేశాడు. ఈ కాలంలో, ఏ ఆడపిల్ల అందంగా ఉంటే, నిన్ను ప్రేమిస్తున్నాను, అంటూ వెనుకబడుతారు. తీరా పెళ్లి వరకు వచ్చేసరికి, తప్పించుకుంటూరు. అని చెప్పి వెళ్ళి పోయారు.

రాధ తలపై పిడుగుపడినట్లయింది, ఏమిటీ, నా సుధకు పెళ్ళి అయిందా? నిన్ననే లెటరు వచ్చిందే, అని, వల, వలా ఏడ్చింది. తెల్లవారేసరికి రాధ తలగడక్రింద ఒక ఉత్తరం, దొరికింది, రాధ శాశ్వతంగా కన్నుమూసింది.

* * * *

పేపర్లువ్రాసి రాధా, రాధా, అని, స్మరిస్తూ, ముందు రాధ ఊరికే, ప్రయాణమయ్యాడు సుధాకర్. రైల్లో కూర్చుని ఈపాటికి రాధ, ఎలామారిందో, ఇప్పుడు స్టేషన్ వచ్చేంటుంది అని ఆలోచిస్తూ, తన పెట్టెలోని వారంతా దిగుతూంటే-

ఏ ఊరండీ అని అడిగి గబ, గబ, దిగాడు, కాని, రాధ కనపడలేదు. ఏమైనా పని ఉండవచ్చు, లేకపోతే, లెటరు ముట్టకపోవచ్చును అనుకొని ఊరిలోకి దారి తీశాడు సుధాకర్.

ఏమండీ, రాధ ఇల్లు ఇదేనా నండీ అని అడిగాడు. అరుగుమీద కూర్చున్న ఒక ముసలిది నీ పేరేం బాబు, అని అడిగి తన వణుకుతున్న చేతులతో ఒక కాగితంను అతని చేతిలో పెట్టింది. ఇదేంటి రాధను అడిగితే ఈ లెటరు నాకిస్తారేం అని గబ, గబ, చదువ నారంభించాడు.

ప్రియమైన సుధకు-

సుధా, నీపై ఎన్నో ఆశలు పెంచుకున్నాను, చివరకు, ఈ విధంగా ఆశాభంగము కలుగుతుందని కలలో కూడా అనుకోలేదు. సుధ నావాడు కానప్పుడు నేనెందు కుండడం, ఎక్కడున్నా, నీ సుఖంనే కాంక్షిస్తుంటూ, నీవద్దనుండి ఇక శాశ్వతంగా సెలవు తీసుకుంటున్నాను.

ఇట్లు

నీ రాధ.

రాధా, నా రాధ నన్ను విడిచి వెళ్ళిపోయావా, అసలేం జరిగింది, అని ఆముదుసలి ఐన రాధ తండ్రిద్వారా, విషయమును తెలిసికొని, ఇంటికి వెళ్ళకుండా తిరిగి పట్టణం చేరుకున్నాడు.

ఈ విధంగా గత స్మృతులు నెమరు వేస్తూ 'రాధ' ఫోటోను గుండెలపై పెట్టుకొని, కుర్చీలో జారగిలబడ్డాడు. డాక్టర్ సుధాకర్.

రవిరాజ్ ప్రొడక్షన్స్ వారి

'మరపురాని తల్లి' చిత్రంలో

వాణిశ్రీ - మాస్టర్ రవి.

